శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త



## సెబ్ అధికారుల దాడుల్లో 10 కేజీల గంజాయి పట్టివేత



**కావలి, జులై 13 ప్రభాతవార్త** కావలి సమీపంలోని ఉత్తర శివార్లలోని మద్దూరుపాడులో సెబ్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు బృందం చేసిన దాడులలో పది కేజీలు తూకం కల్గిన గంజాయితో పాటు ఒక సెల్‌ఫోన్‌ను పట్టుకున్నట్లు సెబ్ సిఐ శ్రీనివాసరావు తెలిపారు. ఈ దాడులలో ముగ్గురిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఈ దాడులలో అనకాపల్లి జిల్లా భూపాలపట్నం గ్రామానికి చెందిన జరా చిరంజీవి, తమిళనాడు తిరుచిరపల్లికి చెందిన మహ్మద్ హాఫీజ్, ఇదే ప్రాంతానికి చెందిన సంతోష్‌లను అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు.

## అంగన్‌వాడీ సెంటర్లు పరిశీలించిన ఫుడ్ కమిషనర్



**ఉదయగిరి జులై 13 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని పలు అంగన్‌వాడీ సెంటర్లను స్కూళ్లను రాష్ట్ర ఫుడ్ కమీషనర్ చిత్తా ప్రతాప్‌రెడ్డి ఆకస్మికంగా తనీఖీ చేశారు. ఉదయగిరిలోని క్రిష్టియన్‌పేట,ఇందిరానగర్‌లోని అంగన్‌వాడీ సెంటర్లను పరిశీలించిన ఆయన కార్యకర్తలకు పలుసూచనలు చేశారు.గర్భిణి స్త్రీలకు పిఎం యోజన పథకం కింద వచ్చేనగదును ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు.గండిపాళెంలోని రెసిడెన్షియల్ స్కూల్ సందర్శించిన ఆయన అక్కడి వసతులను మెరుగు పరచుకోవాలని తెలిపారు. ఎంపిడిఒ కారా ్యలయంలో మండల స్ధాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఆయన పలు అంశాలపైన అధికారులకు సూచనలు ఇచ్చారు.ఈకార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి పరిమళ, ఫుడ్ కార్పోరేషన్ డిప్యూటి డైరక్టర్ సురేష్‌బాబు, ఐసిడిఎస్ పిడి హీనాసుజనా, మండలస్ధాయి అధికారులు పాల్గోన్నారు.

## జగనన్న సురక్షలో పాల్గొన్న ఎంపి, ఎమ్మెల్యే



**అల్లూరు, జులై 13 ప్రభాతవార్త** అల్లూరు మండల పరిధిలోని ఇస్కపల్లి పంచాయతీలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఇస్కపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో అర్హులైన వారందరిని గుర్తించి సర్టిఫికేట్లు అందజేయడం జరిగిందన్నారు. జగనన్న ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చిందని తెలిపారు. మళ్లీ జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. శాసనసభ్యులు ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో సర్టిఫికేట్లు అందజేయడం జరిగిందని తెలిపారు. జగనన్న ప్రభుత్వం ద్వారా ప్రతి ఒక్క కుటుంబం లబ్దిపొందిందని తెలిపారు. మళ్లీ జగనన్నను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడివో శ్రీదేవి, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, సీనియర్ అసిస్టెంట్ సుధీర్, వైసిపి మండల కన్వీనర్ దండా కృష్ణారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, దేవరాల సుబ్రమణ్యం, బీద రమేష్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, బత్తుల భక్తవత్సలరెడ్డి, మేడా కృష్ణారెడ్డి, ఉస్మాన్ షరీఫ్, మునిరాజా, ఇస్కపల్లి సర్పంచ్ రంజిత్‌కుమార్,జెడ్పీటీసీ వేణమ్మ, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కళుగోళ శాంభవికి ఆషాడమాసం సారెతో ఊరేగింపుగా మహిళలు



**కావలి,జులై 13 ప్రభాతవార్త** కావలి పట్టణంలో వేంచేసి వున్న గ్రామదేవత శ్రీ కళుగోళ శాంభవి మాతకు పట్టణ మహిళల ఆధ్వర్యంలో ఆషాడమాసం సారెతో ఊరేగింపుగా శాంభవి ఆలయానికి గురువారం వెళ్లారు. స్థానిక ఐదులాంతర్ల సెంటర్ నుండి మహిళలు ఊరేగింపుగా సంప్రదాయ పద్ధతిలో సారెను తీసుకెళ్లారు. శాంభవి ఆలయానికి వెళ్లే దారిలో వెలసివున్న పోలేరమ్మ, గంగమ్మలను దర్శించుకున్నారు. అనంతరం కళుగోళ శాంభవి ఆలయంలో మహిళలు సారెను అందజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ భ్రమరాంబిక సేవా సమితి ఆధ్వర్యంలో అమ్మవారికి సారె తీసుకెళ్లారు. ఆలయంలో సామూహికంగా లలితా సహస్రనామ పారాయణం చేశారు. శ్రీ భ్రమరాంబిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు యం.మహాలక్ష్మి(చీరాల), కోఆర్డినేటర్స్ అనుమాలశెట్టి కామాక్షి, సునీత(కావలి), కావలి వాసవీ వనితా లెజండ్స్ క్లబ్ మహిళలు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం



**నెల్లూరు క్రైమ్, జూలై 13, ప్రభాతవార్త** నగరంలోని రూరల్ పోలీసు స్టేషన్‌లో ఒరిస్సా నుంచి అక్రమంగా గంజాయిని తరలించి నెల్లూరులో విక్రయిస్తున్న నలుగురు సభ్యుల ముఠాను పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ హేమవతి ఆధ్వర్యంలో రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి నేతృత్వంలో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన నలుగురు సభ్యులు గత నాలుగు సంవత్సరాల క్రితం నెల్లూరులో స్థిరపడి కూలినాలి చేసుకుంటూ ఆ ముసుగులో అక్రమంగా ఒరిస్సా రాష్ట్రం నుంచి గంజాయిని తరలించి చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి నెల్లూరులో అమ్ముతున్నట్లు తెలిపారు. ఈ సభ్యులు ముఖ్యంగా రొయ్యల గుంటలు వద్ద పనిచేసే కూలీలను, రైస్ మిల్లుల వద్ద పనిచేసే వారిని ఆధారంగా చేసుకొని గంజాయిని అమ్ముతున్నట్లు తమ విచారణలో తేలిందని వీరందరూ కూడా ఒరిస్సా రాష్ట్రంకు చెందినట్లు గుర్తించామని తెలిపారు. వీరి దగ్గర నుంచి 5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు దీని విలువ ప్రస్తుతం మార్కెట్లో లక్ష రూపాయలు ఉంటుందని వివరించారు. ముద్దాలందరిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరుస్తామని, ఎవరైనా అక్రమంగా గంజాయి తరలించినా, విక్రయించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ముద్దాయిలను అరెస్టు చేయడంలో ప్రతిభ కనపరిచిన సబ్ ఇన్‌స్పెక్టర్ స్వప్న, హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, ముని కిష్టయ్య, సాయిలను ప్రత్యేకంగా అభినందించారు.

## కొబ్బరిబోండాల వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేస్తే చర్యలు



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 13, ప్రభాతవార్త** నగర పాలక సంస్థ చేపడుతున్న పారిశుధ్య నిర్వహణ పనులకు రోడ్డు మార్జిన్ వ్యాపారులు సహకరించాలని, తాగేసిన కొబ్బరిబోండాలను రోడ్లపైనే, బహిరంగ ప్రదేశాల్లో వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కమీషనర్ వికాస్ మర్మత్ అధికారులను హెచ్చరించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా అన్నమయ్య కూడలి నుంచి ఇస్కాన్ సిటీ, వనంతోపు, ఉమ్మారెడ్డి గుంట తదితర ప్రాంతాల్లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను కమీషనర్ గురువారం ఉదయం 6.30గంటలకు పర్యవేక్షించారు. మిని బైపాస్ ప్రాంతంలో కొబ్బరి బోండాలు అమ్ముతున్న రోడ్డు మార్జిన్ వ్యాపారులతో కమీషనర్ మాట్లాడుతూ తాగి పడేసిన టెంకాయలను రీసైక్లింగ్ చేయకుంటే వర్షపు నీరు చేరి ప్రాణాంతకమైన దోమలు ఎదుగుదలకు దోహదమవుతాయని తెలిపారు. టెంకాయల వ్యర్థాలను నగరంలోని బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడా డంప్ చేయవద్దని, నిబంధనలు అతిక్రమిస్తే భారీ జరిమానాలు విధిస్తామని కమీషనర్ హెచ్చరించారు. అనంతరం డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కమీషనర్ పర్యటించారు. స్థానిక ప్రజలతో మాట్లాడుతూ క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థ ప్రణాళికబద్ధంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణలో వాహనాలకు తడి, పొడి చెత్తను విడివిడిగా అందించి మెరుగైన పారిశుధ్య నిర్వహణకు సహఖరించాలని కమీషనర్ సూచించారు. కొన్ని వీధుల్లో చెత్తను రోడ్లపై వేయడాన్ని గమణించిన కమీషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిసరాలను శుభ్రం చేసి అక్కడ వ్యర్థాలు వేయకుండా సమీప ప్రజలకు అవగాహన పెంచాలని కమీషనర్ శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగర వ్యాప్తంగా ఉన్న అన్ని డ్రైన్లు కాలువల్లో పూడిక తీత పనులను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ సీల్టు వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా పర్యవేక్షించాలని అధికారులు, సచివాలయాల శానిటేషన్ కార్యదర్శులను కమీషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ సూపర్‌వైజర్లు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష మంచి కార్యక్రమం





**కోవూరు జూలై 13 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, దీనిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అన్నారు. కోవూరు మండలం వేగూరు గ్రామంలో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో లబ్దిదారులు 11 రకాల ధృవీకరణ పత్రాల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రజల ముంగిటికే ఈ ధృవీకరణ పత్రాలు అందజేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గురువారం కేవలం వేగూరు గ్రామ సచివాలయంలో 938 వివిధ రకాల సర్టిఫికేట్లను పంపిణీ చేయడం పట్ల అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. కేవలం ఇటువంటి మంచి కార్యక్రమాల వలన ప్రజలకు అనేక ఉపయోగాలు కూడా ఉన్నాయన్నారు. అర్హత కలిగిన ఏ ఒక్కరూ ప్రభుత్వ పథకాలకు దూరం కాకూడదనే ఒక ప్రధాన ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీడీవో శ్రీహరి, తహసీల్దారన పద్మజలను గురువారం జరిగిన సురక్ష కార్యక్రమంలో ఎన్ని సర్టిఫికేట్లు పంపిణీ చేశారు, ప్రజల స్పందన ఎలా ఉంది, అదేవిధంగా సచివాలయాల్లో కొత్త ఆధార్, ఆధార్ అప్‌డేషన్ చేస్తున్నారా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి అసంపూర్తి దశలో ఉన్న గ్రామ సచివాలయ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు ఆయన స్పందిస్తూ ఈ నిర్మాణం పాఠశాల ప్రాంగణంలో లేకపోతే ఆ విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఆమెకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం వెంకటస్వామి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు జగదీష్, మాధవయ్య, నేతలు సీసీఎస్ క్యాటరింగ్ అధినేత చంద్రశేఖర్, మహేష్, అమర్, తదితరులు ఉన్నారు.

### జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్

**విడవలూరు, జూలై 13, ప్రభాతవార్త** మండలంలోని పార్లపల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సచివాలయంలో గురువారం నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమం ప్రజలకు మండల అధికారులు, సచివాలయ సిబ్బంది ఎలా విధి నిర్వహణ చేస్తున్నారన్న ఆలోచనతో జిల్లా కలెక్టర్ హరినారాయణన్ జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రజలకు అందే పథకాలు, సర్టిఫికేట్లు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం వావిళ్ళ జడ్పీ హైస్కూల్లో నాడు-నేడు పథకంలో పనులను పరిశీలన చేసి తదుపరి గిరిజన కాలనీలో అంగన్‌వాడీల్లో కూడా రికార్డులను పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్యామ్ సుందర్‌రాజ్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, మండల నాయకులు బెజవాడ గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ తులసమ్మ లక్ష్మమ్మ, ఎంపీపీ భవనమ్మ, స్థానిక సర్పంచ్ రామిశెట్టి స్వాతి, జనార్ధన్‌రెడ్డి, కార్యదర్శి తిరుపతయ్య, వీఆర్వో కుమార్, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా కలిగిరమ్మ తిరునాళ్ల





**కలిగిరి,జూలై13, ప్రభాతవార్త;** కలిగిరి ప్రజలను చల్లగ చూసే చల్లని తల్లి, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ కలిగిరమ్మ తిరునాళ్ల గత 5రోజులుగా కలిగిరిలో కన్నుల పండుగలా జరుగుతున్నాయి. చివరి రోజైన గురువారం అమ్మవారి గ్రామ ఊరేగింపు అనంతరం బక్తులు ఆతల్లికి పొంగళ్లనైవేద్యం అందజేసి వందల సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం సాయంత్రం 4గంటలకు బక్తులు కోలాహలంతో అమ్మవారి గుడిముందు ప్రదర్శన నిర్వహించగా ప్రజలు ఈకార్యక్రమాన్ని బక్తి శ్రద్ధలతో తిలకించారు.. అనంతరం గుడిచుట్టూ బండ్లు తిరిగే కార్యక్రమంలో బక్తులు పొట్టేళ్ల ప్రబలతో బక్తుల్ని ఆకర్షించారు. చివరగా సుడిమాను కార్యక్రమంలో మొక్కుబడులు ఉన్న బక్తులు తమ మొక్కుబడులు తీర్చుకొనుటకు సుడిమాకు మేకపోతులు కట్టిఆకాశంలో తిప్పడం బక్తులను ఆకర్షించింది. గత నాలుగుసంవత్సరాలుగా ఆగిన తిరుణాళ్ల ఈసంవత్సరం ఎంతో ఘనంగా 5రోజులపాటు జరగడంతో ప్రజలు ఆనందాలు వ్యక్తపరిచారు.

## ముఖ్యమంత్రి మేదస్సు నుంచి వెలువడే ప్రతి పథకం అద్భుతం



**వేగూరు (కోవూరు) జూలై 13 ప్రభాతవార్త :** ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి మేదస్సు నుంచి వెలువడిన ప్రతి పథకం ఒక అద్భుతమని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. కోవూరు మండలం వేగూరు పంచాయతీలో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సర్టిఫికేట్ల కోసం, వివిధ పథకాల మంజూరు కోసం కాళ్లు అరిగేలా తిరగాల్సిన పరిస్థితి ఉండేది. వైసీపీ ప్రభుత్వంలో అర్హత ఉంటే పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు నేరుగా వారి ముంగిటికే చేరుతాయన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల వద్దకే ప్రభుత్వం ఉండేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సర్టిఫికేట్లను ఉచితంగా వారి ముంగిటికే అందించేలా ఈ పథకం రూపొందించడం జరిగిందన్నారు. పాదయాత్రలో ముఖ్యమంత్రి చెప్పిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాచ మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలతలు ప్రసంగించారు. ఈ సందర్భంగా 955 మందికి వివిధ రకాల సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు జుబేర్ బాషా, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్, నేతలు చిరంజీవి, మహేష్, సుధీర్, అంజన్‌రావు, సీసీఎస్ క్యాటరింగ్ అధినేత చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ అమరావతి, గ్రామ రెవెన్యూ అధికారి మల్లికార్జున, తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోండి



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 13, ప్రభాతవార్త** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని ఆత్మకూరు బస్టాండు పరిసరాల్లోని ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ క్రమద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని కమీషనర్ వికాస్ మర్మత్ టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. రోడ్ల ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదును పోలీసు అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి ఆయా ప్రాంతాల్లో గురువారం పర్యటించి కమీషనర్ స్థానికులతో మాట్లాడి రోడ్లను ఆక్రమిస్తూ ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సూచించారు. అనంతరం స్థానిక 19/3 హరనాథపురం వార్డు సచివాలయాన్ని కమీషనర్ వికాస్ మర్మతన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని ఇన్స్పెక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిష్టరు స్పందన రిజిష్టర్లతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. జగనన్నసురక్ష కార్యక్రమ ఏర్పాట్లను అన్ని సచివాలయాల్లో ప్రణాళికబద్దంగా నిర్వహించాలని, జగనన్న సురక్ష పథకం పారదర్శకంగా అందరికి చేరువయ్యేలా సచివాలయం సెక్రటరీలు కృషి చేయాలని కమీషనర్ సూచించారు. సచివాలయంలో పెండింగ్‌లో ఉన్న సేవలను గడువులోగా పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని సచివాలయాల కార్యదర్శులకు కమీషనర్ సూచించారు. ఎస్‌డీజీ సర్వే, భూ హక్కు సర్వే, ఏపీ సేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, సూచించిన యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని తెలిపారు. అదే విధంగా స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు, నాడు-నేడు పనుల పురోగతి, ఆస్తి పన్ను, యూజర్ ఛార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్దత పాటించాలని, తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోగా అందుకోవాలని సూచించారు. జగనన్న కాలనీ లేఅవట్లు నిర్మాణం పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అమెనిటీస్ కార్యదర్శులను కమీషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్పొరేషన్ పరిధిలో టోల్‌గేట్‌ను ఎట్టిపరిస్థితుల్లో అనుమతించం



**నెల్లూరు,జులై13 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో టోల్‌గేట్ ఏర్పాటును ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని అఖిలపక్ష నాయకులు స్పష్టంచేశారు. గురువారం నగరంలోని స్థానిక సంతపేట సిపిఐ పార్టీ కార్యాలయంలో అఖిలపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, సిపిఎం, ప్రజా సంఘ నాయకులు పాల్గొని టోల్‌గేట్ ఏర్పాటును అడ్డుకోవాలని తీరా ్మనించారు. ఈ సందర్భంగా మేయర్ పొట్లూరి స్రవంతి మాట్లాడుతు కార్పొరేషన్ పరిధిలో టోల్‌గేట్‌ను ఏర్పాటుచేయకూడదని, ఈ మేరకు నిభందలు ఉన్నాయన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కొటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతు ప్రభుత్వం యద్దేచ్ఛగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందన్నారు. నిభందనలు విరుద్దంగా టోల్ ఏర్పాటుచేస్తే ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జనసేన నగర కార్యదర్శి దుగ్గిశెట్టిసుజయ్‌బాబు మాట్లాడుతు నగర పరిధిలో టోల్ ఏర్పాటు చేయటం ద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. టోల్‌గేట్ ఏర్పాటుతో ట్రాపిక్ నగరంలోని వచ్చే ప్రమాదం ఉందన్నారు. అసలే నగర రోడ్లు చిన్నవిగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ టోల్ ఏర్పాటుతో భారీ వాహనాలు సైతం నగరంలోని ప్రవేశించి ప్రమాదాలకు, ట్రాఫిక్ జామ్‌కు కారణాలు కారున్నాయన్నారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకుంటామన్నాని ఆయన హామీ ఇచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్యలు మాట్లాడుతు టోల్‌గేట్ ఏర్పాటుకు నిరసనగా అందరూ ఏకం కావాలని, ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, షేక్.ఆలియా, షేక్.మస్తాన్‌బీ, సిరాజ్, పసుపులేటి యానాదయ్య, శ్రీనివాసులు, నాగేశ్వరరావు,వంశీ పాల్గొన్నారు.

## గుండెపోటుతో ప్రయాణికుడు మృతి



**పొదలకూరు జులై 13 ప్రభాతవార్త:** పొదలకూరు పట్టణంలో స్ధానిక బసా ్టండ్ సెంటర్‌లో ప్రయాణం చేస్తున్న వ్యక్తి బస్సుకోసం వేచి వుండగా ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందిన సంఘటన గురువారం పట్టణంలో చోటు చేసుకుంది. పట్టణంలోని స్ధానికి బస్టాండ్ సెంటర్‌లో బస్సుకోసం వేచి వున్న వ్యక్తి పూలంగళ్ల పరిధిలో ప్రయాణం కోసం వేచి ఉండగా ఆకస్మికంగా కుప్పకూలిపోయాడు. స్ధానికులు అప్రమత్తమై కుప ్పకూలిని వ్యక్తిని నీళ్ళు చెల్లి లేపేందుకు ప్రయత్నించినా ప్రయోజనం లేకపోవడంతో వైద్యశాఖకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్ధలానికి వచ్చి హఠన్మరణం పొందిన వ్యక్తిని 108 ద్వారా పొదలకూరు సమాజిక ప్రాధమిక వైద్యశాలకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతి చెందిన వ్యక్తి సమాచారం తెలియరాలేదు.

## భూరీసర్వేపై సమీక్షా సమావేశం




**ఉదయగిరి జులై 13 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని తహసిల్దారు కార్యాలయంలో ఆత్మకూరు ఆర్‌డిఒ కరుణకుమారి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉదయగిరి మండలంలోని 17 పంచాయితీలకు సంబంధించి భూ రీసర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మండల సర్వేయర్ రవితో కలిసి దుత్తలూరు సీతారామపురం హైవేరోడ్డుకు సంబందించిన హద్దులను పరిశీలించారు. లబ్దిదారులకు వెంటనే వారికి రావలిసిన నష్టపరిహారాన్ని అందేవిధంగా చర్యలు తీసుకోవాలని ఫైల్‌ను క్లీరిన్స్ చేసి నేషనల్ హైవే అధార్టి వారికి అందజేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో తహసిల్దారు కార్యాలయంలో పలు రికార్డులు పరిశీలించిన ఆమె సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో మండల తహసిల్దారు కార్యాలయం సిబ్బంది పాల్గోన్నారు.

## 2024 లోకూడా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి



**ఉదయగిరి జులై 13 ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి మండలంలోని గన్నెపల్లి గడ్డంవారిపల్లి, కట్టాలపల్లి, మిట్టపల్లి గ్రామాలలో నియోజకర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోని ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి జగనన్న ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని అవి సక్రమంగా అందుతున్నాయా లేదా అని గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమలో ప్రతి ఇంటికి తిరిగి లబ్దిదారులను పరామర్శించిడం ద్వారా వారికి ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. ప్రతి ఇంటిలో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని వారి సంతోషం చూసి నియోజకవర్గంలో విస ్తృతంగా పర్యటిస్తున్నానని ఆయన తెలిపారు. 2024 వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ఖచ్చితంగా సిఎం అవుతారని ఈ సందర్బంగా తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ అక్కి బాస్కర్‌రెడ్డి, వైసిపినాయకులు గాజుల తాజుద్దీన్, దారపనేని చిన్నరాయుడు, దారపనేని చెన్నకేశవులు, దారపనేని చిన్నయ్య, వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గోన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారమే జగనన్న సురక్ష లక్ష్యం




**వింజమూరు, జులై13ప్రభాతవార్త:** ప్రజల సమస్యల పరిష్కారమే జగనన్న సురక్ష పథకం లక్ష్యమని సర్పంచ్ భోగిరెడ్డి మల్లీశ్వరి పేర్కొన్నారు. గురువారం మండలంలోని శంఖవరం పంచాయతీ లో జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ అధ యక్షతన జరిగింది. ఈనెల 6నుండి12వ తేదీ వరకు గ్రామంలో సర్వే నిర్వహించి ప్రజలకు అవసరమైన 11రకాల సర్టిఫికేట్ల జాబితాను సిద్ధం చేసి జగనన్న సురక్ష కార్యక్రమంలో పంపిణీ చేశామని తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి , మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్యలు హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం రెండు కళ్ళుగా భావిస్తూ పరిపాలన సాగిస్తున్నాడన్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు నేరుగా అర్హులకు అందేలా కృషి చేస్తున్నాడన్నారు. గ్రామగ్రామాన సచివాలయ వ్యవస్థ ఏర్పాటుచేసిన జగన్మోహన్‌రెడ్డి ప్రజల పక్షపాతిగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి అన్నారు. అనంతరం గ్రామంలో నెలకొన్న వివిద సమస్యలను గ్రామస్థులు అధికారుల దృష్టికి తెచ్చారు. క్షేత్రస్థాయిలో త్వరితగతిన పరిశీలించి పరిష్కరిస్తామని తహశిల్దారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్‌శాఖ ఏయి వైష్ణవి, ఇతర శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, ఉపసర్పంచ్ తాటిబోయిన మాల్యాద్రి, సోషల్‌మీడియా కోకన్వీనర్ లెక్కల సుధాకర్‌రెడ్డి, నందిగుంట సర్పంచ్ చిలకల ఖాజారెడ్డి, నాయకులు లింగాలదిన్నె శేఖర్‌రెడ్డి, బసిరెడ్డి జయంత్‌రెడ్డి, ఆదెయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాను సయప్రదంచేయాలని పోస్టర్ల ఆవిష్కరణ



**వింజమూరు, జులై13ప్రభాతవార్త:** విజయవాడలోని అలంకార్‌ధర్నాచౌక్ వద్ద ఈనెల 17వతేదీన నిర్వహించతలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని పిఏసిఎస్ ఉద్యోగులు కోరారు. గురువారం వింజమూరులోని సహకారబ్యాంకు వద్ద పిఏసి ఎస్ ఉద్యోగులు ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా పలు సొసైటీల సియివోలు మాట్లాడుతూ జివోనెంబరు 36, మరియు90ల ప్రకారం వేతనాలు అమలుచేయాలన్నారు. అలాగే మానటరి బెనిఫిట్లు చెల్లించాలన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్, గ్రాట్యుటి చట్టపరంగా అమలుచేయాలన్నారు. రాష్ట్రసహకారబ్యాంకు, జిల్లా సహకారబ్యాంకులు కలిపి జిల్లా స్థాయి సపోర్టుఫండ్‌ను ఏర్పాటుచేయాలన్నారు. జివోనెంబరు 36లోని డిఏ పద్ధతిని అనుసరించి ఆప్కాబ్ మార్గదర్శకాలతో ఇచ్చిన 24.90శాతాన్ని వెంటనే సవరించి వేతనసవరణ చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుమాదిరిగా 62సంవత్సరాల పదవీవిరమణ వయసు పెంచాలన్నారు. ఉద్యోగుల జీతాలను ఆడిట్, డ్యూట్ పద్ధతులనుండి తొలగించాలన్నారు. సహకారసంఘాల ఖాళీలను తక్షణమే భర్తీచేయాలని, పనిచేస్తున్న సిబ్బందిని రెగ్యులర్ చేయాలన్నారు. సహకార కమీషనర్, రిజిస్ట్రారులు ఇచ్చిన ఆదేశాల ప్రకారం సంఘాల షేరుధనంపై 6శాతం డివిడెంట్ లేదా వడ్డీని తక్షణమే డిసిసిబిలు పిఏసిఎస్‌లకు చెల్లించేలా ఆదేశాలు జారీచేయాలన్న డిమాండ్‌తో ముందుకు సాగుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సియివో మేకల రమణయ్య, కుడుములదిన్నెపాడు సియివో ఎస్.కె.ఖాజామస్తాన్, గరిమెనపెంట సియివో పసుపులేటి వెంకటేశ్వర్లు, సిద్ధనకొండూరు సియివో మహేంద్రరెడ్డి, సిబ్బంది ఎం.శ్రీనివాసులురెడ్డి, గని రాధ తదితరులు పాల్గొన్నారు.

## మదరసాలను నిర్వీర్యం చేస్తున్న వైకాపా ప్రభుత్వం




**నెల్లూరు, జులై13 ప్రభాతవార్త-విద్య:** ముస్లింలు పరమపవిత్రంగా భావించే మదరసా విద్యాసంస్థలను నిర్వీర్యం చేసే దిశగా వైకాపా ప్రభుత్వం అడుగులు వేస్తుందని , మదరసాల నిర్వహణ ఖర్చును నేటికీ ప్రభుత్వం మంజూరు చేయకపోవటమే ఇందుకు ప్రత్యక్ష్య నిదర్శనమని జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గనుకుల కిషోర్ పేర్కొన్నారు. మదరసాల నిర్వాహకుల అభ్యర్ధన మేరకు ఆయన గురువారం నగరంలోని మదరసాను పరిశీలించి అక్కడ విదా ్యర్థులు, నిర్వాహకులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా గునుకుల మాట్లాడుతు రాష్ట్రంలో వైకాపా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటినుండి మదరసాల నిర్వహణ ఖర్చును మంజూరు చేయకుండా వారిని ఇబ్బందులకు గుర్తిచేస్తున్నారన్నారు. మదరసాల విద్యాసంస్థలను రెన్యువల్ చేయకపోవటం విచారకరమన్నారు. కేవలం రెండు లక్షల రూపాయలతో ముస్లీం విద్యార్థులకు ఇస్లామిక్ అరబ్‌ను సంవత్సరం పాటూ బోధించి వారి ఉన్నతికి పాల్పడుతున్న మదరసాలను పట్టించుకోక పోవటం దారుణమని, దీనిని ముస్లీం విద్యార్థులకు ఇసా ్లమిక్ అరబ్ ను దూరం చేయటంగానే భావించాల్సి వస్తుందన్నారు. నగరంలో దాదాపు 300మందికిపైగా విద్యార్థులు ఈ మదరసాల్లో విద ్యను అభ్యసిస్తున్నారన్నారు. 2007 నుండి ప్రభుత్వ సర్వశిక్ష అభియాన్ నుండి సొసైటీ అనుమతులు పొంది మదరసాలను నిర్వహిస్తుంటే వైకాపా అధికారంలోకి వచ్చిన నాటినుండి వాటిని పట్టించుకోలేదన్నారు. దీందో వాటి నిర్వహణ అద్వానంగా తయారైందన్నారు. ప్రభుత్వం నుండి ఎటువంటి నిధులు అందకపోగా అధికారులు విద్యాసంస్థల్లో విలీనం చేసుకోమరి ఉచిత సలహాలు ఇవ్వటం విచారకరమన్నారు. డైకస్‌రోడ్డులోని రహానా మదరసాను గత నాలుగేళ్లుగా సొంత నిధులతో నిర్వహిస్తుందన్నారు. వెంటనే మదరసాలకు అనుమతులు రెన్యువల్ చేసి నిధులు మంజూరు చేయ్యాలని లేకుంటే తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళణ చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్‌గౌడ్, రాము, వెంకటేశ్వర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికికై జగనన్న సురక్ష కార్యక్రమం



**ముత్తుకూరు, జులై13, ప్రభాతవార్త:** పలు ప్రజా సమస్యలకు పరిష్కార మార్గం చూపించే విధంగా జగనన్న సురక్ష కార్యక్రమం అని పటంపాలెం సర్పంచ్ ఆలయపాక సీనయ్య అన్నారు. గురువారం మండలంలోని పంటపాలెం పంచాయ తీలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్ధను తీసుకురావడం వల్ల ప్రజలకు సంక్షేమపథకాలు చేరువయ్యాయని ప్రశంసించారు. సీఎంను ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాలు కూడా సచివాలయ వ్యవస్ధను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో గడపగడపకు మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేశారన్నారు. నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తిచేసి రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో సర్వేపల్లి నియోజకవర్గం ఉండడం చాలా గర్వకారణమన్నారు. నేనున్నానంటూ భరోసా ఇచ్చే మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అన్నారు. కుల, నివాస, ఆధాయ ధ్రువీకరణ పత్రాలు, ఆస్థిపన్ను పేరు మార్పులు, వివాహ ధృవీకరణ పత్రం, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డులో మొబైల్ నెంబర్ అప్‌డేట్, కొత్తరేషన్ కార్డు, రేషన్‌కార్డు విభజన తదితర 11రకాల సర్టిఫికెట్లు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాలకృష్ణారెడ్డి, సచివాలయ కన్వీనర్ రావుల వెంకటేశ్వర్లువిఆర్ఓ పోలయ్య, ఎంపీటీసీ విజయ్‌కుమార్‌రెడ్డి, ఉప సర్పంచ్ తేనెలపూడి బ్రహ్మానందం, యుఆర్‌డి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ బీమా అందజేత




**బుచ్చి జులై 13 ప్రబాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం -4 సచివాలయం పరిధిలోని 7 వవార్డులోని ఉన్నటువంటి షేక్ ఖాదర్‌హుసేన్ ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబానికి వైఎస్ఆర్ భీమా కింద 10 వేల రూపాయాలు ఆర్ధికసహాయం కౌన్సిలర్ షకిలాబేగం, డాక్టర్ అల్లాబక్ష అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## ఎంఇఒలకు ఘన సన్మానం



**బుచ్చి జులై 13 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాలెం అపస్మా ఆద్వర్యంలో కొత్తగా మండలానికి విచ్చేసిన ఎంఇఒ -2 రత్నంని, మరియు ప్రస్తుత ఎంఇఒ దిలీప్‌కుమార్‌ని మంత్లీ గెటుగెదర్ కార్యక్రమానికి ఆహ్వానించి సన్మానం చేశారు. పాఠశాలలో సమస్యలు గురించి ఎంఇఒలకు వివరించారు. ఈకార్యక్రమంలో అపస్మా జిల్లా అద్యక్షులు నేలనూతల శ్రీదర్, బుచ్చి నగర్ అపస్మా అద్యక్షులు అయబ్‌ఖాన్, నియోజకవర్గ ఉపాధ్యాక్షులు మున్నా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ సుబ్బారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లీశ్వరరెడ్డి, కరస్పాండెంట్లు, పాల్గోన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన తప్పనిసరి



**నెల్లూరు జూలై 13, ప్రభాతవార్త-వైద్యం:** సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మెడికవర్ ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్ డాక్టర్ కె పెంచిలప్రసాద్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని మెడికవర్ ఆసుపత్రిలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పెంచిలప్రసాద్ మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగు, చికెన్‌గున్యా లాంటివి రాకుండా ఉండాలంటే దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలన్నారు. అలాగే ఇళ్ళలో కిటికీలు, తలుపులు దోమలు రాకుండా మెష్‌లను ఏర్పాటు చేసుకుని, దాంతోపాటు దోమ తెరలను వాడితే ఈ వ్యాధులు బారినపడకుండా ఉండవచ్చన్నారు. ఈ వ్యాధుల బారినపడకుండా ఉండాలంటే వేడినీరు తాగడం, ఆవిరి పట్టడం, ఇన్ను యెన్జా, పనేమోకాక్కల్ వ్యాక్సి న్ ముందుగా వేయించుకోవడం ద్వారా వ్యాధులను అరికట్టవచ్చని పెంచలప్రసాద్ వెల్లడించారు. ఈ కాలంలో కలుషిత తాగునీటి ద్వారా టైఫాయిడ్, కలరా, జియర్ధియాసిస్, అమెబిక్ డైసెంటరీ, లెప్తోస్పిరోసిస్, హెపటైటిస్, జలుబు, జ్వరం, న్యుమోనియా వ్యాధులు వస్తాయన్నారు. మనం నివసించే ప్రాంతాల్లో ఎక్కడ నీరు నిల్వలు ఉండకుండా చూసుకోవాలన్నారు. ఈ వ్యాధులు రాకుండా ఉండేందుకు నీటిని మరిగించి, చల్లార్చి తాగడం ద్వారా చాలా రోగాలకు అరికట్టవచ్చున్నారు. ఎండాకాలంలో డిహైడ్రేషన్ శరీరంలో నీటి శాతం, లవణాల శాతం తగ్గడం వల్ల వడదెబ్బ వస్తుందన్నారు. వడదెబ్బ వచ్చినప్పుడు రోగిని చల్లని ప్రదేశంలో ఉంచి మందులను వాడితే రోగి త్వరగా వడదెబ్బ నుంచి కోలోవచ్చన్నారు. వడదెబ్బ తగలకుండా ఎండకి టోపిలు, గొడుగులు వాడి తగు జాగ్రత్తలు తీసుకుంటే వడదెబ్బ బారినపడకుండా ఉండొచ్చని పెంచిలప్రసాద్ అన్నారు.

## ఉత్తరకాలువను ఆపిన ఘనత చంద్రబాబు నాయుడిదే

**కలిగిరి, జూలై13, ప్రభాతవార్త;** ఉత్తరకాల్వ మేమేసాదించామని చిలక పలుకులు పలుకుతున్న తెలుగుదేశంపార్టీనాయకులు ఆ ఉత్తరకాల్వపైలేనే మూయించినఘనత తెలుగుదేశంపార్టీదేనని గుర్తు పెట్టుకోవాలని కలిగిరి జడ్పీటీసి పాలూరి మాల్యాద్రిరెడ్డి తెలిపారు. బుదవారం లోకేష్ పాదయాత్రలో వైసిపి చేసిందేమీలేదని అంతా తామే చేశామని చెప్పడం హాస్యాస్పందంగా ఉందన్నారు. తెలుదుదేశంపార్టీ చేసే ఆరోపనలన్నీ నిరాదారమన్నారు. వైయస్సార్ పాలనలో, వైయస్సార్ కాంగ్రేస్‌పాలనలోనే ఈప్రాతం అబివృద్ధిం చెందదన్నారు. 2004ముందు ఉన్న అప్పటి ముక్యమంత్రి చంద్రబాబునాయుడు, అప్పటిమంత్రి సోమిరెడ్డి చంద్రమోహనవ్రెడ్డిలు ఉత్తరకాల్వ ఫైల్‌నే మూయించారన్నారు. 2004లో అప్పటిముక్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి నియోజకవర్గానికి రాగా అప్పటి శాసనసబ్యురాలు మాగుంట పార్వతమ్మకృషిఫలితంగా ఉత్తరకాల్వ వచ్చిందనే విషయం టిడిపి నేతలు, బొల్లినేని రామారావు గుర్తు చేసుకోవాలన్నారు. ఈ5 సంవత్సరాలు జరిగిన అబివృద్ధితప్ప తెలుగుదేశంచేసిందేమీలేదన్నారు. చింతలదేవి కామదేనువు ప్రజెక్టు వెంకయ్యనాయుడు కృషితో వచ్చిందని అయినా అక్కడ చెప్పుకోదగ్గ అబివృద్ధి ఏమీలేదన్నారు. ఇంటర్నల్‌రోడ్లు విషయం వైసిపిప్రభుత్వం చేసిందన్నారు. జగనన్న సురక్షపథకం ఈ రాష్ట్ర ప్రజలకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి మాట్లాడుతూ అబివృద్ధిమారుపేరుగా నిలిచిన మేకపాటికుటుంబాన్ని విమర్శించేస్తాయి మాజీ శాసన సబ్యులు బొల్లినేని వెంకట రామారవుకు లేదన్నారు. పేదప్రాంతబావితరాల అభివృద్ధికోసం తమ ఆస్తులనే ప్రభుత్వానికి అప్పగించిన ఘనత ఒక్క పేకపాటి కుటుంబానికి చెల్లుతుందన్నారు. కొండాపురం మండల వైసిపి ప్రచారకార్యదర్సి నారాలోకేష్ బాబు మాట్లాడిన తీరు ఆక్షేపనగా ఉందన్నారు. కొండాపురంలో మాట్లాడిన లోకేష్‌బాబు జగన్ బట్టన్‌నొక్కితేనే అబివృద్దా అంటున్నారని వచ్చే ఉన్నికల్లో ప్రజలు వైసిపి పాన్ గుర్తుపై బటన్ నొక్కేందుకు శిద్దంగా ఉన్నారన్నారు. ఎందుకంటే 600అబద్దాలతో చంద్రబాబు ఒక్కటికూడా నెరవేర్చలేదని గుర్తుపెట్టుకున్న ప్రజలుప్యాన్ స్విచ్చ్‌వేయకపోతే జగనన్న బటనన ఆగిపోయి ప్రజలకు సంక్షేమంఅందదని ప్రజల గ్రహించారన్నారు. ఎవరు ఎన్నిచెప్పినా 24ఎన్నికల్లో ప్రజలు వైసిపిని గెలిపించాలనే నిచ్చయంతో ఉన్నారన్న సంగతి తెలుగుదేశంపార్టీనాయకులు గుర్తు పెట్టుకోవాలన్నారు.

## ఈదూరు, వరకవిపూడి సచివాలయంలో జగనన్న సురక్ష



**తోటపల్లి గూడూరు, జూలై 13, ప్రభాతవార్త :** అర్హులైన ఏ ఒక్కరూ సంక్షేమ పథకాలకు దూరం కాకుండా, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేడయమే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్ధేశం అని మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ పేర్కొన్నారు. గురువారం వరకవిపూడి గ్రామం సర్పంచ్‌లు ఇసనాక రమేష్‌రెడ్డి, ఈదూరులో సర్పంచ్ టంగుటూరు శ్రీలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ మాట్లాడుతూ చిన్న చిన్న సాంకేతిక కారణాలతో సంక్షేమ పథకాలు అందని అర్హులందరికి సమగ్రంగా, సంపూర్ణంగా సంక్షేమ పథకాలను సంతృప్తికర స్థాయిలో అందించడమే జగనన్న సురక్ష క్యాక్రమ ప్రధాన ఉద్దేశమని అన్నారు. ముందుగా వాలంటీర్లు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ఆ కుటుంబానికి ఏమైనా సర్టిఫికేట్లు కావాలా, ఏమైనా సాంకేతిక సమస్యలు ఉన్నాయా తెలుసుకుని సచివాలయాల్లో తెలిపి పరిష్కరించి.. జగనన్న సురక్ష శిబిరాల్లో అందిస్తారని చెప్పారు. ఏ ఒక్క కారణంతో కూడా అర్హులు ప్రభుత్వ పథకాలకు దూరం కాకూడదని వారి గడప వద్దకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల మండల కన్వీనర్ కోవెరపాలెం సర్పంచ్ తలమంచి సురేంద్రబాబు, మాజీ మండల కన్వీనర్ టంగుటూరు పద్మనాభరెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, బుట్టి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటీకి విద్యార్థిని ఎంపిక



**తోటపల్లిగూడూరు, జూలై 13, ప్రభాతవార్త :** మండలంలోని చెన్నపల్లిపాలెం ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించి 2022-23 విద్య సంవత్సరానికి గాను త్రిబుల్ ఐటీకి విద్యార్థినీ ఎంపికయ్యారు. ఇడుపలపాయలోని కళాశాలలో ఈదూరు కీర్తన సీటు సాధించారు. పాఠశాలలో పదో తరగతి విద్యనభ్యసించి సీటు సాధించేందుకు కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందానికి వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విద్యార్థినీ, విద్యార్థునుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## జగనన్న సురక్ష అద్భుతమైన కార్యక్రమం



**బుచ్చి జులై 13 ప్రభాతవార్త:** జగనన్న సురక్ష కార్యక్రమం అద్భుతమైన కార్యక్రమం అని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ తెలిపారు. 2 వ సచివాలయం పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏది చేసిన ఒ అద్భుతమని అన్నారు. ఈకార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతున్నాయని అన్నారు. ప్రజలందరు కూడా ఎంతో సంతోష ంగా ఉన్నారని చెప్పారు. 11 రకాల సర్టిఫికేట్లు వెంటనే వస్తున్నాయని వివరించారు. భారతదే శంలో ఏ ముఖ్యమంత్రి ఇటువంటి కార్యక్రమం చేయలేదని ఆమె ప్రశంసించారు. ఈకార్యక్రమంలో తహసిల్దారు సుధీర్‌బాబు ,వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు కంతా అనంతమ్మ, యానాదరెడ్డి, వైసిపి మహిళానాయకురాలు బట్టా ప్రవల్లిక, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గోన్నారు.

## అర్హులందరికి పథకాలు అందించేందుకే జగనన్న సురక్ష

**బిట్రగుంట, జులై 13 ప్రభాతవార్త** ప్రతి సచివాలయ పరిధిలో అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష ద్వారా ఎలాంటి రుసుము లేకుండా దృవపత్రాలు అందిస్తున్నట్లు నాగులవరం సొసైటీ అధ్యక్షులు సుంకే మాల్యాద్రినాయుడు తెలిపారు. తాళ్ళూరు గ్రామ సచివాలయంలో గురువారంజగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ పరిధిలో వాలంటీర్లు సర్వే జరిపి వారికి అవసరమైన దృవీకరణ పత్రాలు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చేసేందుకు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు చేసిన కృషిని ఆయన కొనియాడారు. అనంతరం లబ్దిదారులకు అవసరమైన దృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల గృహ సారధుల చైర్మన్ కర్తం సురేంద్రరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ జి.వెంకటేశ్వరు, ఎంపిటిసి సభ్యులు ఎ.వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఎస్వీపాళెంలో...**మండలంలోని ఎస్వీపాళెంలో గ్రామ సర్పంచ్ గంగమ్మ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్, ఇవోపిఆర్‌డి శ్రీదేవి, మండల వ్యవసాయాధికారిణి విజయలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ సమావేశం



**బిట్రగుంట, జులై 13 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బిట్రగుంట రైల్వే ఇన్స్‌టిట్యూట్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ మండల సమావేశం జరిగింది. జిల్లా కార్యదర్శి ఎ.గణపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు గుర్రంకొండ సర్దార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీని క్షేత్ర స్థాయి నుండి బలోపేతం చేసేందుకు మండల కార్యవర్గం కృషి చేయాలన్నారు. అనంతరం మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పార్టీ మండల అధ్యక్షురాలుగా ఎ.లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె.ఉస్మాన్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ధరణికుమార్,జిల్లా జాయింట్ కార్యదర్శి మురళీకృష్ణ,జిల్లా మహిళా విభాగం సెక్రటరీ జయమ్మ, నియోజవర్గ ఇన్‌చార్జ్ కోలా వెంకట రమణ, మండల పార్టీ నేతలు పందిపట్ల శివకుమార్, సాతుపాటి మాధవి, కట్టా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ కేంద్రానికి వితరణ



**బిట్రగుంట, జులై 13 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రానికి గురువారం కాండ్ర సతీష్‌నాయుడు ఆధ్వర్యంలో ఆయన యువనేస్తం సభ్యులు 15 వేల రూపాయలు విలువ చేసే నిత్యావసర సరుకులను వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదరణ కేంద్ర డైరెక్టర్ కె.సింహాద్రిరావు, యువనేస్తం సభ్యులు పీట్ల ప్రత్యూష్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు అభివృద్ధి ఫలాలు అందించేందుకే జగనన్న సురక్ష



**కావలి రూరల్, జులై 13 ప్రభాతవార్త** రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద వారికి సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్‌యాదవ్ తెలిపారు. కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామ పంచాయతీలోని సచివాలయం 1,2 లలో గురువారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సన్నిబోయిన ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి పేదవాడు సంతోషంగా జీవించాలని ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన వాగ్దానాలనే కాకుండా ఎన్నో కొత్తవిగా అమలు చేశారన్నారు. పంచాయతీలలో ఎవరికైనా పథకాలు అందనట్లు అయితే వారి వివరాలను వాలంటీర్లు సేకరించినట్లయితే వారందరికి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి సహకారంతో అందేటట్లు చూడటం జరుగుతుందని తెలిపారు. అనంతరం అర్హులైన లబ్దిదారులకు సర్టిఫికేట్లు అందజేయడం జరిగింది. తహశీల్దార్ కె.మాధవరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు జంపాని రాఘవులు, కావలి మండల జెసిఎస్ కన్వీనర్ నాగనగారి శ్రీనివాసులు, వైసిపి నాయకులు చిట్టిబాబు, సురేష్, సర్పంచ్, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ని కలిసిన కావలి టిడిపి నేతలు



**కావలి రూరల్, జులై 13 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్రలో భాగంగా జలదంకి మండలం చోడవరం సైట్ క్యాంప్ వద్ద కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి నాయకులు గొట్టిపాటి వంశీకృష్ణ, బొట్లగుంట శశిధర్‌లు లోకేష్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. లోకేష్‌కు ఆయన ఫ్యామిలీకి సంబంధించిన చిత్రపటాన్ని బహుకరించారు. రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేసి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు పాటుపడతామని లోకేష్‌కు వారు తెలిపారు.

## రికార్డు నిర్వహణ పారదర్శకంగా ఉండాలి



**ఇనమడుగు( కోవూరు) జులై 13 ప్రభాతవార్త** : జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలని ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ దయాకర్ అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన పరిశీలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రసుతం సీజన్‌లో వచ్చే వ్యాధులపై వారి వారి ప్రాంతాల్లో ప్రజలకు తగు అవగాహన కల్పిం చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ పిజీషియన్ కార్యక్రమంలో వారి వారి పరిధిలో ఉన్న ప్రజలకు అవగాహన పెంచి వారి ముంగిటికే వైద్యసేవలు అందించే ఈ కార్యక్రమాన్ని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇర్ఫాన్‌కు పలు సూచనలు చేశారు.

## ఈ క్రాప్ బుకింగ్‌కు రైతులు సహకరించాలి



**కోవూరు జూలై 13 ప్రభాతవార్త :** వ్యవసాయం సాగు చేసే ప్రతి రైతు ఈ క్రాప్ నమోదుకు పూర్తిస్థాయిలో సహకరించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో జరుగుతున్న ఈ క్రాప్ నమోదు కార్యక్రమాన్ని గురువారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు తాము వేసిన పంటలను ఈ క్రాప్‌లో నమోదు చేయడం వలన వారికి అనేక ఉపయోగాలు కూడా ఉన్నాయన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, ఇతరత్రా పంట నష్టం జరిగినప్పుడు పంటల భీమా వచ్చేందుకు ఈ క్రాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి రైతు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, వీఏఏ శ్వేతలేఖ, రైతులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటనను విజయవంతం చేయండి



**రాపూరు, జూలై13ప్రభాతవార్త** రాష్ట ముఖ్యమంత్రి ఈ నెల 21వ తేది వెంకటగిరికి రానున్నారని ఆయన పర్యటనను విజయవంతం చేయాలనితిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు,రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్,వెంకటగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్తనేదురుమల్లి రాంకుమార్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి పర్యటనపై ఆయన రాపూరులోని తెలగుగుంగ అతిధిగృహంలోగురువారం రాపూరు,కలువాయి,సైదాపురం మండలాల వైసిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో వున్నప్పుడు పాదయత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వెంకటగిరికివచ్చారని తిరిగి చాలా సంవత్సరాల తరువాత వెంకటగిరికి వస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి కనివిని ఎరుగని రీతిలో పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ఆయనకు ఆహ్వానం పలకాలన్నారు. ఈ మేరకు నాయకులు ప్రణాళికలు రూపోందించుకోనిముఖ్యమంత్రి సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాపూరు మండల వైస్ యంపీపీగా ఎన్నికైన పెంచలరెడ్డికి రాంకుమార్ రెడ్డి శాలువా కప్పి సత్కరించారు, 7 రోజుల పాదయాత్రకు 7 మంది నాయకులు కూడా వెల్లలేదు వెంకటగిరి నియోజకవర్గంలో జరిగిన లోకేష్ పాదయాత్ర 7 రోజులు జరిగితే యంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి కోసం నియోజకవర్గం నుండి 7 మంది నాయకులు కూడా ఆయన వెంట వెల్లలేదని రాంకుమార్ రెడ్డి తెలిపారు. ఈ పాదయాత్రకు ముగ్గురు నాయకులు వెల్లారని వారు కూడా తనకు అక్కడి వరకు వెల్లి వస్తామని చెప్పి వెల్లినట్లు తెలిపారు. దేశానికే ఆదర్శంగా వున్న వాలంటీర్ వ్యవస్థపై జనసేన నేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు సరైనవి కావని రాంకుమార్ రెడ్డితెలిపారు. ఈ సమావేశంలో యంఎల్‌సీ మేరిగ మురళీధర్, యంపీపీ కుమ్మరగుంట ప్రసన్న, నాయకులు బత్తిన పట్టాబి రామి రెడ్డి పాపకన్ను దయాకర్ రెడ్డి, పాపకన్ను మధుసూధన్ రెడ్డి, మన్నెం కిశోర్ రెడ్డి,నెల్లూరు రవీంద్రారెడ్డి,జెసిఎస్ కన్వీనర్ దందోలులక్ష్మీనారాయణ రెడ్డి, పలువురు యంపీటీసిలు,సర్పంచ్‌లు, రాపూరు,కలువాయి,సైదాపురం మండలాలకు చెందిన వైసిపి నాయకులు పాల్గోన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో ఇష్టపడి చదవాలి



**రాపూరు, జూలై13ప్రభాతవార్త** విద్యార్థులు ప్రారంబ దశ నుండి క్రమశిక్షణతో ఇష్టపడి చదవాలని రాపూరు మండల వైఎస్‌ఆ ర్‌సిపి మైనారిటీనేత సయ్యద్ షపి కోరారు. గురువారం మండలంలోని సిద్దవరం మెయిన్ ప్రాధమిక పాఠశాలలోని విద్యార్థులకు ఆయన నోటుపుస్త కాలు,పెన్సి ళ్ళు, ఎరాజర్‌లు పంపిణీ చేశారు. రాష్ట ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకుఅన్ని మౌళిక వసతులు కల్పించడంతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తూ కార్పోరేట్ స్థాయిలో భోదిస్తున్నట్లు తెలిపారు. తల్లితండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యయురాలు సయ్యద్ షకీ లా, ఉపాధ్యాయులు ఎస్‌కెయం.గౌస్‌మోహిద్దీన్ వున్నారు.

## ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు



**సైదాపురం జులై 13 ప్రభాతవార్త** జగనన్న సురక్ష సర్వే కార్యక్రమం ద్వారా ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని మండల జెసిఎస్ కన్వీనర్ మన్నారపు రవికుమార్ తెలిపారు. సైదాపురం సచివాలయం-2 పరిధిలో సంబందించి పంచాయితీ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దారు ఎన్ .శ్రీనివాసులు ప్రజా ప్రతినిదులు అర్హులైన లబ్దిదారులకు దృవీకరణ పత్రాలు అందించారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహసిల్దారు అనురాధ, వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి,గ్రామ సర్పంచ్‌లు ఎందోటి శారదమ్మ, ఆవుల రమాదేవి, ఉపసర్పంచ్ బులిగర్ల శివకుమార్‌యాదవ్,సచివాలయ కన్వీనర్లు వెంకటేశ్వ ర్లు,సుబ్రమణ్యం,నాయకులు రమేష్‌బాబు, సచివాలయ సిబ్బంది వాలింటరీలు పాల్గోన్నారు.

## వాలంటీర్లకు పవన్‌కళ్యాణ్ వ్యతిరేకం కాదు

**కావలి, జులై 13 ప్రభాతవార్త** జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ వాలంటీర్లకు వ్యతిరేకం కాదని కావలి జనసేన పార్టీ యువనేత యం.వి.సిద్దు తెలిపారు. కావలి పట్టణ జాతీయ రహదారిపై అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం పవన్‌కళ్యాణ్ ఫ్లెక్స్‌కు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జనసేన పార్టీ కావలి నియోజకవర్గ యువనేత యం.వి.సిద్దు,కాపు జెఏసి నాయకులు అమ్మా శ్రీనివాసనాయుడులు మాట్లాడారు. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలు చేయడం మంచిపద్దతి కాదని హెచ్చరికలు చేశారు. వాలంటీర్లు వైసిపి నాయకుల మాటలు విని తప్పుదోవలో నడవద్దని తెలిపారు. రాష్ట్రంలో కొన్ని సంఘటనలు ఆధారంగా వాలంటీర్లు సేకరించే సమాచారం దుర్వినియోగవుతుందని మాత్రమే జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ చెప్పడం జరిగిందన్నారు. వైసిపి నాయకులు వాలంటీర్లను రెచ్చగొట్టి పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మలు దగ్ధం చేయించడం, చెప్పులతో కొట్టించడం చేస్తున్నారన్నారు. వారి చర్యలకు నిరసనగా పవన్‌కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. పవన్‌కళ్యాణ్‌ను వ్యక్తిగతంగా దూషించిన వారందరిని గుర్తుపెట్టుకుంటామని ఎవరిని వదిలేది లేదని వారు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నేత, బలిజ, కాపు సంఘం అధ్యక్షుడు తోట వెంకట శేషయ్య, బోగోలు మండల నాయకులు చంటి, చేవూరు నాయబ్, జనసేన నేతలు మనోజ్, తోట సాయి, అల్లూరు మండల నేతలు శివ, లివింగ్‌స్టన్, మల్లి, విష్ణు, సాయి, చింటూ, ప్రవీణ్, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తలారి మృతి

**మనుబోలు, జులై13, ప్రభాతవార్త**ః మండలంలోని బద్దెవోలు తలారి వెంకటేశ్వర్లు గురువారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతిచెందాడు. ఈసమచారం అందుకున్న తహసిల్‌దార్ శివకృష్ణయ్య,ఆర్.ఐ శివ,వి.ఆర్.ఒ భగవాన్,వెంకటేశ్వర్లు పార్దివదేహం వద్ద నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ ఉగ్గుమూడి శశికుమార్‌రెడ్డి,మాజీ సర్పంచ్ బద్దివోలు కృష్ణయ్య,వై.సి.పి నాయకులు పలువురు నివాళులర్పించారు.

## వాలంటీర్లపై విమర్శలు అర్థరహితం




**జలదంకి, జులై13, ప్రభాతవార్త**ః గ్రామలలో సమస్యలు గర్తించడం వాటి పరిష్కారంలో ప్రధానపాత్ర పోషిస్తున్న పాలంటీర్లపై విమర్శలు చేయడం అర్దరహితమనికమ్మవారిపాళెం సర్పంచ్ తమ్మినేని సతీష్‌నాయుడు అన్నారు. గురువారం జలదంకి మండలం కమ్మవారిపాళెంలో జగనన్న సురక్షకార్యక్రమం నిర్వహించారు. ఈక్యాంపుకు అధ్యక్షత వహించిన తమ్మినేని మాట్లాడుతు సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది కంటే వారి సేవలే ఇక్కడ ప్రదమంగ వున్నాయి వాటిని గుర్తించడకపోవడం దురదృష్టకరమని అన్నారు. వారం ముందుగానే ఇంటింటికి తిరిగి సమస్యలను తెలుసుకొని తెలియనివాటిని లబ్దిదారులు వివరించి అన్నివిదాల శ్రమపడుతున్న వారికి హాట్స్‌ప్ చెప్పాల్సిందేనిని స్పష్టంచేశారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ముందుచూపుతో సురక్షకు శ్రీకారంచుట్టి 11రకాల సర్టిఫికేట్లు ఎలాంటి రుసుములేకుండా అందరికి అందించడం ఎపుడైనా ఎవరిహయాంలోనైనా జరిగిందా అనిప్రశ్నించారు. మాగ్రామంలో 87శాతం సర్వేచేసిన ఘనత వాలంటీర్లకు దక్కిందని ప్రసంశించారు కావున వాలంటీర్లపై బురదచల్లడం మానుకోవాలని హితవుపలికారు. ఇంకను ఏమైనా సమస్యలు వుంటే సభదృష్టికి తీసుకురావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈయేడాది సి.ఎం.ఆర్‌కు ధాన్యం విక్రయాలకు సంబందించి రైతన్నలకు బాడుగలు ఇతరత్రా అందలేదని వాటిని చెల్లించేవిదంగ చర్యలుచేపట్టాలని ఆధికారులను కోరారు. గ్రామంలో వున్న అనాద మహిళ తనకు ఆదార్‌కార్డు లేనందున ప్రభుత్వ పదకాలు దరిచేరక కునారిల్లుతున్న వైనాన్ని సభదృష్టికి తీసుకువచ్చి అదికారులముందు గోడువెళ్ళబుచ్చుకుంది. స్పందించిన ఎం.పి.డి.ఒ పరిశీలించి తగుచర్యలు తీసుకుంటామని హామీయిచ్చారు. అనంతరం అబ్దిదారులకు సర్టిఫెకేట్లు అందజేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎ.ఇ వాణి, పంచాయతీ వార్డు సభ్యులు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జట్లకొండూరులో జగనన్న సురక్ష



**మనుబోలు, జులై13, ప్రభాతవార్త**ః మండలంలోని జట్లకొండూరు గ్రామంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆగ్రామ వై.సి.పి నాయకులు ఉపసర్పంచ్ ఆవుల తులసీరామ్ యాదవ్ మాటాడుతు అర్హులందరకి జగనన్న సురక్షతో అబ్దిచేకూరుతుందని చెప్పారు. పైసాఖర్చులేకుండ ఇళ్ళముంగిటకు సర్టిఫికేట్లు అందజేస్తున్నామని చెప్పారు. దళితులకు,బి.సిలకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రజల అభ్యున్నతికోసం జగన్‌మోహన్‌రెడ్డిని శాస్వత ముఖ్యమంత్రిగ ఎన్ను కోవాలని మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డిని వచ్చే ఎన్నికల్లో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో తహసిల్‌దార్ శివకృష్ణయ్య,ఎం.పి.పి గుండాల వజ్రమ్మ,గ్రామసర్పంచ్ కట్టుమూరి నాగమ్మ,ఎం.పి.డి.ఒ గండవరపు వెంకటేశ్వర్లు,ఇ.ఒ ఆత్మకూరు వెంకటరమణయ్య,ఇ.ఒ.పి.ఆర్.డి ప్రసాద్,ఎ.పి.ఎం వన జాక్షి,సి.సిలు పిదనమ్మ,శ్రీనివాసులు,సచివాలయ కార్యదర్శి ఎస్.కె రజియ,సునీల్,చక్రి,వెల్ఫేర్ అసిస్టెంటు సునీల్‌కుమార్,వి.ఆర్.ఒలు శ్రీనమ్మ,అఖిల్,భగవాన్,ఇంజనీరింగ్ అసిస్టెంట్ మనోజ్‌కుమార్,వి.ఎ.ఎలు తేజశ్విని,అమూల్య,సృజన,వై.సి.పినాయకులు కట్టుమూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ వ్యవస్థ ఆదర్శప్రాయం



**వరికుంటపాడు, జులై13, ప్రభాతవార్త**ః ప్రజలకు ఇంటివద్దనే పరిపాలన అందించాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటుచేసిన గ్రామ సచివాలయ వ్యవస్తే అందరికి ఆదర్శప్రా యమని మండలపరిషత్ అధ్యక్షురాలు గవదకట్ల వెంకటలక్ష్మమ్మ,సొసైటి అధ్యక్షుడు కామేపల్లి వెంకట రత్నం, మాజీ బూత్‌కమిటి అధ్యక్షుడు మాగంటి శ్రీనివాసలు పేర్కొన్నారు. గురువారం మండలంలోని తూర్పుబో యమడుగుల గ్రామంలో జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు. ఈసంర్భంగ అర్హులైన లబ్దిదారులకు 938 మందికి వివిదరకాల దృవీకరణ పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో వక్తలు మాట్లాడుతు సచివాలయ వ్యవస్త వాలంటీర్ల వ్యవస్తద్వార ప్రజల వద్దకే సంక్షేమ పదకాలు అందిస్తున్నారని,గత ప్రభుత్వం జన్మభూమి కమిటీలంటు ప్రజలకు పదకాలు అందాలంటే ఎన్నో వ్యయప్రయాసలు పడేవారన్నారు. ఈసందర్భంగ తహసిల్‌దార్ సయ్యద్ ఇక్‌బాల్‌కు జగనన్న లేఅవుట్‌లో సమస్యలు,భూసమస్యలపై ప్రజలు విన్నవించుకున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు చల్లకొలుసు నాగరాజు,ఎరమల ప్రభాకర్‌రెడ్డి,ఎం.పి.టి.సి సభ్యురాలు కుందూరు రమణమ్మ, జడదేవి ఉపసర్పంచ్ గుర్రం కొండల్‌రావు,హౌసింగ్ ఎ.ఇ ఎఫ్రాయిమ్,పంచాయతీ కార్యదర్శులు వై.వెంకటేశ్వర్లు,నీలం పుష్పలత,ఎ.పి.ఒ హజరత్‌నాయక్,వి.ఆర్.ఒ కేషవ్‌మూర్తి,గ్రామ వాలంటీర్లు,సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో ప్రజలకు ఉచిత సేవలు



**సైదాపురం జులై 13 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష సర్వే ద్వారా పేద ప్రజలకు ఉచిత సేవలు అందించడం జరుగుతుందని ఎంపిడిఒ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిధిలోని కొమ్మిపాడు సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష సర్వే నిర్వహించి ప్రజలకు అవసరమైన సేవలకు సంబందించి అభ్యర్థనలు రిజిష్టర్ చేసుకొని వారికి ఉచితంగా సర్టిఫికేట్లు ప్రజాప్రతినిధుల సమక్షంలో అందించారు. ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి చిత్తలూరు పోలయ్య,ఎఎంసి చైర్మన్ గుంటమడుగు శ్రీనివాసరాజు, ఎఒ ఎం పురుషోతమ్ శివకుమార్,డిప్యూటి తహసిల్దారు అనురాధ,ఎంఇఒ దయాకర్‌రావు, గ్రామ సర్పంచ్ ప్రవంతి, కార్యదర్శి చైతన్య, సచివాలయ సిబ్బంది నాయకులు నారాయణరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## రాపూరు వైస్ యంపీపీ 1 గా పెంచల రెడ్డి

**రాపూరు, జూలై13ప్రభాతవార్త** రాపూరు మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడు 1గా సిద్దవరం బిట్ యంపీటీసి పోలంరెడ్డి పెంచల రెడ్డి గురువారం ఏకగ్రీవంగాఎన్నికైనారు. సోమవారం రాపూరు మండల పరిషత్ కార్యలయంలో నిర్వహించిన ఉపాధ్యాక్షుని పదవి ఎంపికకుపెంచల రెడ్డి ఒక్కరే నిలబడటంతో ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అదికారి తిరుపతయ్య ప్రకటించారు. ఈ మేరకు ఆయనకు ధృవీకరణ పత్రాన్ని ఆందజేసి,ఆయన చేత ఉపాధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేయించారు. స్థానిక సంస్థలయంఎల్‌సీ మేరిగ మురళీధర్ ఈ ఎన్నికల పక్రియను పర్యవేక్షించారు. ఇటీవల వైఎస్ యంపీపీగా వున్న ప్రసన్న యంపీపీగా ఎన్నిక కావడంతో వైస్ ఛైర్మన్ ఎన్నిక జరిగింది. ఉపాధ్యక్షునిగా ఎంపికైన పెంచల రెడ్డిని యంఎల్‌సీ మేరిగ మురళీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో యంపీపీ కుమ్మరిగుంట ప్రసన్న, మండలంలోని యంపీటీసిలు పాల్గోన్నారు.

## జగన్‌మోహన్‌రెడ్డే మరలా సిఎం అవుతాడు



**బుచ్చి జులై 13 ప్రభాతవార్త** వైసిపినాయకులు ఆర్థికంగా చాలా ఇబ్బందులలో ఉన్నారు అటువంటి వారిని పట్టుకొని వైసిపినాయకులు దోపిడిదారులుగా చంద్రబాబునాయుడు చిత్రికరించడం దారుణమని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి విమర్శించారు. బుచ్చిరెడ్డిపాలెం నగరపాలక పంచాయితీలో గోపాల్‌రెడ్డినగర్‌లో 25 లక్షల నుడానిధులతో నిర్మాణం చేసిన, సిమెంట్ డ్రైన్‌లను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతు బిల్లులు కాకపోయినా అప్పులు చేసి అభివృద్ధి చేసిన నాయకులు వైసిపి నాయకులు అని చంద్రబాబునాయుడు ప్రశంసించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో నీకోటరీ కోట్లు రూపాయాలు దోచుకున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. నువ్వు అధికారంలో ఉండగా టిడిపినాయకులు కూడా బాగుపడలేదని అన్నారు. గడగడపకు కార్యక్రమానికి వెళుతుంటే జగన్‌మోహన్‌రెడ్డిని ఆకాశానికి ఎత్తి వేస్తున్నారని ఆయన ప్రశంసించారు. చంద్రబాబు ఒక సందర్భంగా ఎస్‌సిలుగా పుట్టాలని ఎవ్వరు కోరుకోరని దళితులను కించిపరస్తు మాట్లాడడం జరిగిందని అన్నారు. దళితులు మనుషులు కారా అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు ఇప్పుడు మాటమారుస్తున్నాడని విమర్శించారు. వాలింటర్లు వైకాపా కార్యకర్తలుగా పనిచేస్తే సహించన్నంటు చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించాడని అసలు వాలింటర్ల కష్టం నీకు తెలుసా అంటు ఆయన ప్రశ్నించాడు. నీకు వాలింటర్లు అంటే నీకు నచ్చుడంలేదు వారిని పక్కన పెట్టాలని చూస్తున్నావని అన్నారు. వాలింటర్లు చిన్న పిల్లలు అయినా ఎంతో కష్టం చేస్తున్నారు. వేకోజామున 4 గంటలకు ఇంటికి పెన్షన్ తీసుకొని వెళ్లి ఇస్తున్నారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజల్ని కాపాడారు అని ఆయన స్పష్టం చేశారు. ఎవ్వరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా జగనమోహన్‌రెడ్డిని ప్రజల హృదయాలలో నుండి చెరపలేరని అన్నారు. సొంత మామనే వెన్నుపోటు పొడిచిన వెను న్నపోటు దారుడవు, నీకు కోటిశ్వరులు తప్ప నాయకులు, కార్యకర్తలు కనబడరని అన్నారు. వైసిపి నాయకులు కష్టపడి పనిచేస్తున్నారు. వాళ్లు ఎప్పటికి జగన్‌మోహన్‌రెడ్డితోనే ఉంటారని అన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా కామాక్షమ్మ కాలనీలో గడగడపకు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం 10 లక్షల రూపాయాలతో నిర్మాణం చేసిన సిసి రోడ్డు ప్రారంభించారు. 15 వ ఆర్థిక సంఘనిదులతో 5 లక్షలరూపాయాలతో పల్లిపాలెం స్కూల్ వద్ద సిమెంట్‌రోడ్డును ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, తహసిల్దారు సుధీర్‌బాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ చైర్మన్ కోటంరెడ్డి లలితారెడ్డి, వైస్ చైర్మెన్ షేక్ షాహుల్, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, నగర్ అధ్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి, కౌన్సిలర్ షేక్ షకిలాబేగం, నస్రీన్, మోర్ల జయంతి, కో ఆప్షన్ మెంబర్ షేక్ ఇర్షాద్, బాబు, కంతా అనంతమ్మ, బెళ్ళం మల్లారెడ్డి, రహమత్, రాచూరు సత్యనారాయణ, కందుకూరు యానాదిరెడ్డి, బట్టా ప్రవల్లిక, మైనార్టీనాయకులు షేక్ అల్లాబక్ష, దళితసేవదళ్‌నాయకులు పర్రిబాబు, కె. శ్రీనివాసులురెడ్డి, డాక్టర్ అల్లాబక్ష, మోర్ల మురళీ, శ్రీకాంత్‌రెడ్డి పలువురు వైసిపినాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్, ఎయంసి చైర్మన్ గ్రంధికి సతీవియోగం





**కావలి, జులై 13 ప్రభాతవార్త** కావలి మాజీ మున్సిపల్, మాజీ ఎయంసి చైర్మన్, టిడిపి పట్టణ అధ్యక్షులు, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నేత గ్రంధి యానాదిశెట్టి సతీమణి గ్రంధి లక్ష్మి కుమారి(68) అస్తమయం చెందారు. గురువారం కావలి పట్టణంలోని గ్రంధి నివాసంలో అంత్యక్రియలు జరిగాయి. కుటుంబ సభ్యుల, అభిమానుల అశ్రునయనాల మధ్య లక్ష్మికుమారి అంతిమయాత్ర జరిగింది. ఆమె అనారోగ్యంతో బుధవారం రాత్రి కందుకూరి సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలో వైద్యం అందుకుంటూ మృతి చెం దారు. గ్రంధి సతీమణి కాలం చెందిందన్న వార్త దావాలనంలా వ్యాపించడంతో వివిధ పార్టీల నేతలు, ఆర్యవైశ్యులు, వ్యాపారస్తులు, పట్టణ ప్రముఖులు తం డోపతండాలుగా తరలివచ్చి లక్ష్మికుమారి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. గ్రంధిని పరామర్శించారు.

**టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి నివాళులు...** టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు గ్రంధి నివాసానికి టిడిపి నేతలతో వెళ్లారు. లక్ష్మికుమారి మృతదేహంపై పూలమాల వుంచి నివాళులర్పించారు. గ్రంధిని పరామర్శించారు. టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది పోట్లూరు శ్రీనివాసులు, టిడిపి నేతలు, మాజీ ఎయంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు దంపతులు, టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, అల్లూరు మండల ఇన్‌చార్జ్ బీద గిరిధర్, మాజీ కౌన్సిలర్ తోట వెంకటేశ్వర్లు, దేవకుమార్ మాదిగ, మాజీ కౌన్సిలర్ నేరెళ్ల జ్వాలాసుబ్రమణ్యం, టిడిపి నేతలు పాల్గొని నివాళులర్పించారు.

**పారిశ్రామికవేత్త దగుమాటి వెంకట కృష్ణారెడ్డి నివాళులు...** యువపారిశ్రామికవేత్త, కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి గ్రంధి నివాసానికి వెళ్లి లక్ష్మికుమారి మృతదేహంపై పూలమాల వుంచి నివాళులర్పించారు. ఆయన వెంట మోడరన్ స్టోర్స్ నరసింహారావు, తటవర్తి రమేష్, తుమ్మల కోటారెడ్డిలు పాల్గొని నివాళులర్పించారు.

**కొండబిట్రగుంట దేవస్థానం చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి నివాళులు...** కావలి బృందావనం హౌసింగ్ కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు, కొండబిట్రగుంట దేవస్థానం పాలకమండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, బృందావనం కాలనీ ఉపాధ్యక్షులు రాజా రమణయ్య, బొగ్గవరపు వెంకట సత్యనారాయణ, గాదంశెట్టి వెంకటేశ్వర్లు(జివి), ఒలేటి గురువెంకట సీతారామగుప్తా, అమరా సుబ్బారావు, వస్త్ర వ్యాపారస్తులు పాల్గొని నివాళులర్పించారు. గ్రంధిని పరామర్శించారు.


**బిజెపి రాష్ట్ర నేత కందుకూరి సంతాపం...** కందుకూరి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్, బిజెపి రాష్ట్ర నేత కందుకూరి వెంకట సత్యనారాయణతో పాటు సి.వి.సి.సత్యం, బిజెపి నేతలతో గ్రంధి నివాసానికి వెళ్లారు. లక్ష్మికుమారి మృతదేహంపై పూలమాలలు వుంచి నివాళులర్పించారు. గ్రంధిని పరామర్శించారు.

**వైసిపి నేతలు పరామర్శ...** వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి దంపతులు, అయ్యవారు కృష్ణారెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, పందిటి కామరాజు, కనపర్తి రాజశేఖర్, పుల్లయ్య, కుందుర్తి కామయ్య, షేక్ చెన్నయ్య, తదితర నేతలు గ్రంధి నివాసానికి వెళ్లి లక్ష్మికుమారి మృతదేహంపై పూలమాల వుంచి నివాళులర్పించారు.

**మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ప్రభాకర్‌నాయుడు నివాళులు** కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు గ్రంధి నివాసానికి వెళ్లి లక్ష్మికుమారి మృతదేహంపై పూలమాల వుంచి నివాళులర్పించారు. గ్రంధిని పరామర్శించారు.

**పలువురు డాక్టర్లు నివాళులు....** డాక్టర్ రామస్వామి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల చైర్మన్, ప్రముఖ ఆర్థో సర్జన్ డాక్టర్ మంచికంటి రామస్వామి, ఏరియా వైద్యశాల మాజీ సూపరింటెండెంట్, ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ కామంచి సుబ్బారావు, డాక్టర్ సతీష్, డాక్టర్ శ్రీరామనోహర్‌బాబు తదితరులు గ్రంధి నివాసానికి వెళ్లి లక్ష్మికుమారి మృతదేహంపై పూలమాలలు వుంచి నివాళులర్పించారు. గ్రంధిని పరామర్శించారు. రోహిణి ఆక్వా సీడ్ కంపెనీ అధినేత వేలూరి జయచంద్రనాయుడు దంపతులు, ప్రముఖ రియల్టర్ నాగిశెట్టి మాలకొండయ్యనాయుడు, నందదీప్ సాయిసమాజ్ షిర్డీ సాయిబాబా ఆలయ బాధ్యులు తంగుటూరి శివప్రసాద్, అభయం స్వచ్ఛంద సంస్థ బాధ్యులు యిలింద్ర వెంకటేశ్వర్లు(ఇవిఎస్), నూనె మోహన్, పట్టణ ప్రముఖులు, మహిళలు, బంధువులు నివాళులర్పించారు.


## ట్రిబుల్ ఐటికి ఐదుమంది విద్యార్థుల ఎంపిక



**వింజమూరు, జులై13ప్రభాతవార్త:** వింజమూరులోని బాలుర ఉన్నతపాఠశాలలో 10వతరగతి ఉత్తీర్ణులైన ఐదు మంది విద్యార్థులు ఐఐఐటి కోర్సుకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సి.హెచ్.మాల కొండయ్య తెలిపారు. తులసి శ్రీరెడ్డి, బి.నిరంజని, వై.నిహారిక, నూజివీడు టిబుల్‌ఐటి కళాశాలకు, డి.పెంచలనవీన్, జిత్‌శింగ్‌లు ఆర్‌కెవ్యాలీ కళాశాలకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. విద్యార్థుల విజయానికి కృషిచేసిన ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు అభినందనలు తెలిపారు.

## ఐఐఐటికి ముగ్గురు విద్యార్థినుల ఎంపిక

**మర్రిపాడు, జులై13ప్రభాతవార్త:** మండలంలోని నందవరం ఆదర్శపాఠశాలకు చెందిన నాగిశెట్టి మనస్విని, బోడె లహరి, కొండా లహరి అనే ముగ్గురు విద్యార్థినిలు ఐఐఐటికి ఎంపిక య్యారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈసందర్భంగా వారిని పిఎంసి చైర్మెన్, సభ్యులు బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.



## ఏపీ పంచాయితీరాజ్ క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ సెంట్రల్ యూనియన్, అసోసియేట్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రటరీ ఎంపిక



**నెల్లూరు అర్బన్, జూలై 13, ప్రభాతవార్త** నూతన జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ క్లాస్‌ఫోర్ ఎంప్లాయిస్ సెంట్రల్ యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రటరీ ఎన్నిక జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఎన్నిక కాబడిన కే.భీమిరెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఎన్నిక కాబడిన ఎస్‌కే మాభాషలను జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయ్‌కుమార్‌రెడ్డిలు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాపరిసత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్.రావు మృతికి సంతాపం



**నెల్లూరు, జులై13 ప్రభాతవార్త- విద్య** తమ విద్యాసంస్థల అధినేత డాక్టర్ బిఎస్.రావు హఠాన మరణం తమను ఎంతగానో భాదించిందని, ఆయన మృతి తమకు తీరని లోటు అని శ్రీచైతన్య కళాశాలల ఎజిఎం శ్రీరాం పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్థానిక రామూర్తినగర్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో బిఎస్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎజిఎం మాట్లాడుతు 1986లో విజయవాడలో ప్రప్రధమంగా బాలికల కళాశాలలను ప్రారం భించిన రావు అక్కడి నుండి వారి జైత్రయాత్రను కొనసాగించి అంచలంచలుగా ఎదరగటం ప్రారంభిం చారన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 750 శాఖలతో 8లక్షలమంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, దేశంలోనే విద్యాసంస్థల్లో అగ్రగామిగా శ్రీచైతన్య కొనసాగుతుందన్నారు. ఇందుకోసం రావు చేసిన కృషి మరు వలేదని, ఆయన లేని లోటు తమకు తీరనిదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. శ్రీచైతన్య జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ శ్రీదర్, రాఘవ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు సిపిఐ నేత సుధాకర్‌రెడ్డి మృతి

**ముత్తుకూరు, జూలై 13, ప్రభాతవార్త** మండలంలోని పంటపాలెం పంచాయతీకి చెందిన సిపిఐనేత నెల్లూరు సుధాకర్‌రెడ్డి ఆనారోగ్యంతో మృతి చెందడంతో దేహానికి ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. జిల్లా సిపిఐ పార్టీ నుంచి రామ రాజు, శాన్వాజ్, తుంగ ఏడుకొండలు, కోమారి నందయ్య, కృష్ణమోహన్, బెల్లం ఆదిశేషయ్య, పోలూరు సంపత్ నివాళులర్పించారు. తుంగ ఏడుకొండలు మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనే వ్యక్తి సుధాకర్‌రెడ్డి అని ఆయన మృతి పార్టీకి తీరనిలోటని ఆ కుటుంబానికి సిపిఐ పార్టీ అండగాఉంటుందన్నారు.




## జగనన్న సురక్ష పథకంలో ఉచితంగా ధృవీకరణ పత్రాలను పొందండి



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 13, ప్రభాతవార్త** ప్రజా సమస్యలకు సంతృప్తికర స్థాయిలో పరిష్కారం అందిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన జగనన్న సురక్ష పథకంతో అర్హులందరికి సంక్షేమం సాధ్యమని, అవసరమైన ధృవీకరణ పత్రాలను ఉచితంగా పొందాలని నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ తెలిపారు. స్థానిక రూరల్ నియోజకవర్గం పరిధిలోని 18,29వ డివిజన్‌లోని హరనాథపురం, మహాత్మాగాంధీ నగర్ ప్రాంతాలలోని సచివాలయాలు, నగర నియోజకవర్గం పరిధిలోని 5,6,45,46 డివిజన్‌లోని సత్యనారాయణపురం, అర్చన సినిమా హాలు కూడలి ప్రాంతాల్లోని సచివాలయాల్లో గురువారం ప్రారంభించిన జగనన్న సురక్ష పథకంలో భాగంగా కమీషనర్ పాల్గొని మంజూరు చేసిన టోకన్ల ఆధారంగా లబ్దిదారులకు వివిధ ధృవీకరణ పత్రాలు అందజేశారు. అదే విధంగా జగనన్న సురక్ష శిబిరాలు ఏర్పాటు చేసిన అన్ని కేంద్రాల్లో ఆధార్ అప్‌డేట్ సెంటర్, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తున్నామని తెలిపారు. సచివాలయ శిబిరాల్లో ఏర్పాటు చేసిన స్పందన కౌంటర్, హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్ డెస్కుల ద్వారా అన్ని రకాల సేవలను అందిస్తున్నామని కమీషనర్ వెల్లడించారు. జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా మొత్తం 11 సేవలను అందిస్తున్నామని, ఇంటిగ్రేటెడ్ సర్టిఫికేట్లు(కుల, నివాస ధృవీకరణ పత్రాలు), ఆదాయ ధృవీకరణ పత్రం, జనన మరణ ధృవీకరణ పత్రాలు, ఆస్తి పన్ను పేరు మార్పు చేర్పులు, వివాహ ధృవీకరణ పత్రం, ఫ్యామిలీ మెంబరు సర్టిఫికేట్లు, ఆధార్ కార్డులో మొబైల్ నెంబరు అప్‌డేట్, కొత్త రేషన్ కార్డు లేదా రేషన్ కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో కొంత మంది సభ్యుల పేర్లు తొలగింపు, చేర్పు లాంటి సేవలను అందించామని కమీషనర్ వివరించారు. ఈ కార్యక్రమాల్లో నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నగర నియోజకవర్గ శాసనసభ్యులు పొలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, డిప్యూటీ మేయర్ అఖిల్ అహ్మద్, స్థానిక డివిజన్‌ల కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు నాయకులు, నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్, అదనపు కమీషనర్, టీపీఆర్‌ఓ, అన్ని విభాగాల అధికారులు, సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి



**కోవూరు జూలై 13 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ద్వారా ప్రజల ముంగిటికే మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నమోదైన ప్రతి గర్భవతి తప్పనిసరిగా ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు నిర్వహించుకునేలా సంబంధిత ఏఎన్‌ఎం ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా గర్భవతులుకు సంబంధించిన రిజిస్టర్‌లో ఎంతమంది గర్భవతులకు హైరిస్క్ ఉంది అనే విషయాలను తప్పకుండా నమోదు చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూడా కాన్పుల శాతాన్ని పెంచేలా సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు దృష్టి పెట్టాలన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ద్వారా ఆయా ప్రాంతంలో బీపీ షుగర్ పరీక్షలతో పాటు గర్భవతులకు కూడా పూర్తిస్థాయిలో పరీక్షలు నిర్వహించి వారికి తగు సలహాలు, సూచనలు ఇచ్చేలా చూడాలని వైద్యులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు ఇర్ఫాన్‌ను జులై నెలలో ఎంతమంది గర్భవతులు నమోదు చేసుకున్నారు, ఎంతమంది వచ్చి పరీక్షలు నిర్వహించుకుంటున్నారు, అందులో ఎంతమందికి హైరిస్క్ ఉంది అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ దయాకర్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## మాజీ మున్సిపల్ చైర్మన్ గ్రంధి సతీమణికి బీద జ్యోతి నివాళులు



**కావలి, జులై 13 ప్రభాతవార్త** కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, టిడిపి పట్టణ అధ్యక్షు లు గ్రంధి యానాదిశెట్టి సతీమణి లక్ష్మికు మారి మృతికి టిడిపి జాతీయ ప్రధాన కార్య దర్శి బీద రవిచంద్ర సతీమణి బీద జ్యోతి నివాళు లర్పించారు. గురువారం ఆమె మహి ళలతో, టిడిపి నేతలతో గ్రంధి నివాసానికి వెళ్లారు. లక్ష్మికుమారి మృతదేహంపై పూల మాలలు వుంచి బీద జ్యోతి నివాళులర్పిం చారు. గ్రంధిని, ఆయన కుమార్తె, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతుగంటి అలేఖ్యలను పరామర్శించారు. గ్రంధి కుటుంబ సభ్యుల్ని ఆమె ఓదార్చారు. ఆమె వెంట టిడిపి నేతలు గుత్తికొండ కిషోర్‌బాబు, అన్నపూర్ణ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**గ్రంధి లక్ష్మికుమారి మరణం బాధాకరం: బీద రవిచంద్ర** కావలి మాజీ మున్సిపల్, మాజీ ఎయంసి చైర్మన్, టిడిపి పట్టణ అధ్యక్షులు, ప్రముఖ వైశ్యనేత గ్రంధి యానాదిశెట్టి సతీమణి గ్రంధి లక్ష్మికుమారి మృతి చెందడం ఎంతో బాధించిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తెలిపారు. సతీమణిగా లక్ష్మికుమారి గ్రంధి యానాదిశెట్టి ప్రస్థానంలో, కుటుంబ బాధ్యతల్లో ఆమె అందించిన తోడ్పాటు, సేవలు ఎనలేనివన్నారు. గ్రంధి ప్రతి విజయం వెనుక ఆమె వున్నారన్నారు. కష్టసుఖాలలో అడుగడుగునా ఆమె తోడై వున్నారన్నారు. మంచి మనసు, పది మందికి సాయపడాలన్న గుణం, ఆప్యాయతతో కూడిన పలకరింపు గ్రంధి లక్ష్మికుమారి సొంతమని కొనియాడారు. ఆమె మృతితో ఓ ఆత్మీయ పిలుపుకు దూరమయ్యాయన్నారు. గ్రంధి లక్ష్మికుమారి పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైరం ప్రసాదించాలని బీద రవిచంద్ర దేవుడిని ప్రార్దిస్తున్నానని తెలిపారు. ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

## ఉద్యోగాలకు ఎంపికైన ఎంఎస్ఆర్ విద్యార్థుల్ని అభినందించిన రాజ్‌కుమార్‌చౌదరి



**కావలి, జులై 13 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో ఇటీవల జరిగిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ఉద్యోగాలకు ఎంపికైన ఫైనలియర్ విద్యార్థుల్ని కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి అభినందించారు. గురువారం ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు పుష్ప గుచ్ఛాలు అందజేసి అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రాజ్‌కుమార్‌చౌ దరి మాట్లాడారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఫైనలియర్ విద్యార్థులు జి.అనిల్‌కుమార్, పి.విష్ణువర్ధన్, కె.మల్లికార్జున, రోషిత, సుప్రియ, కరీముల్లాలు ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. చెన్నైలోని ఇవోఎస్ గ్లోబల్ కంపెనీలో చేరారన్నారు. ఉద్యోగంలో రాణించాలని భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.కిరణ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మేలు రకం పశు గ్రాసాలపై పాడి రైతులు దృష్టి సారించాలి



**కోవూరు జూలై 13 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశువైద్యశాల సమావేశ మందిరంలో గురువారం పశు గ్రామ వారోత్సవాల సందర్భంగా కోవూరు పశు సంవర్థక శాఖ డివిజన్ పరిధిలోని కోవూరు, కొడవలూరు, బుచ్చి, ఇందుకూరుపేట మండలాలకు సంబంధించిన పశు వైద్యాధికారులు, పారా సిబ్బంది, గోపాలమిత్రులు, పశు సహాయకులు, పాడి రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పశు సంవర్థకశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడు మాట్లాడుతూ పాడి రైతులు పాల ఉత్పత్తిని పెంచేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానంగా మేలు రకం పశు గ్రాసాలపై దృష్టి సారిస్తే పాల ఉత్పత్తి ఘనణీయంగా పెంచుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. సబ్సిడీ ధరతో పశు గ్రాస విత్తనాలను రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పాడి రైతులకు సంబంధించి టీఎంఆర్‌ను సబ్సిడీ ధరతో అందజేస్తున్నామని, ఈ అవకాశాన్ని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఈ నెలాఖరు వరకు కృత్రిమ గర్భధారణకు సంబంధించి వీర్యనాళికలను ఉచితంగా అందజేయడం జరుగుతుందని, ఇటువంటి మంచి అవకాశాన్ని పాడి రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా మేలు జాతి పెయ్యదూడల ఉత్పత్తి కింద ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ఈ పథకం కింద రైతు 500 రూపాయలు చెల్లిస్తే ఒక వేళ పెయ్య దూడలు పుట్టకపోతే తిరిగి రైతులు 500 రూపాయలను చెల్లించడం జరుగుతందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న ఇటువంటి మంచి కార్యక్రమాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఈవో డాక్టర్ సోమయ్య, జిల్లా పశుసంవర్థక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టరన బీవీ సురేష్, పశుసంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య, డాక్టర్ నిర్మలలు పాడి రైతులకు పలు సూచనలు చేశారు. పశు వైద్యులు డాక్టర్ షబానా, డాక్టర్ ప్రీతి, డాక్టర్ రాజేశ్వరి, తదితరులు ఉన్నారు.

## లోకేష్ యువగళం పాదయాత్రను జయప్రదం చేయండి

**కందుకూరు జూలై 13, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గంలో ఈ నెల 15,16వ తేదిలలో జరుగు తెదేపా జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని కందుకూరు తెదేపా ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సమస్యలను ప్రజలంతా ఆయన దృష్టికి తీసుకరావాలన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి అధికారం ఖాయమన్నారు. కావున సమస్యల పరిష్కారానికి ఆయన కృషిచేస్తారన్నారు. గురువారం కందుకూరు తెదేపా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన తెదేపా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శివరామ్ కలిసి లోకేష్ పాదయాత్ర ముఖ్యఉద్దేశ్యం వివరించారు. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 15వ తేది శనివారం ఉదయం లింగసముద్రం మండలం రాళ్లపాడు ప్రాజక్టు వద్ద నియోజకవర్గంలోనికి పాదయాత్ర ప్రవేశిస్తుందన్నారు. అక్కడ నుంచి సాదరంగా యువగళం పాదయాత్రను మంగళవాయిద్యాలు, మేళతాళాలతో ఘనంగా స్వాగతించనున్నట్లు తెలిపారు. మద్యాహ్నం 1గ॥కు జంపాలవారిపాలెం వద్ద భోజనవిరామము అనంతరం తిరిగి పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. లింగసముద్రం మండల పర్యటన అనంతరం సాయంకాలం వలేటివారిపాలెం మండలంలోని ప్రవేశించనున్నట్లు చెప్పారు. వివిద వర్గాల ప్రజల సమస్యలుపై వినతిపత్రాలు స్వీకరించనున్నట్లు తెలిపారు. అనంతరం వలేటివారిపాలెంలో బహిరంగసభలో ప్రసంగించనున్నట్లు ఇంటూరి తెలిపారు. తదుపరి లింగపాలెం, రామచంద్రాపురం అంకభూపాలపురం రైతులుతో సమస్యలుపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఎటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని కార్యకర్తలకు సూచించారు. పోలీసులు సైతం సహకరించాలని కోరారు. పాదయాత్రకు హాజరయ్యే ప్రజలు వారి వారి వాహనాలను నిర్దిష్టప్రాంతంలో పార్కింగ్ చేసుకోవాలని ఎవరికి ఎటువంటి ఆటంకం కలగకుండా జాగ్రర్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. పాదయాత్రను మునుపెన్నడూ లేని విధంగా జనం బారీగా హాజరుకావాలని సూచించారు. నియోజకవర్గంను అధినేతల మనస్సుల్లో చిరకాలం నిలిచిపోయేటట్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకు సహకరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గోచిపాతల మోషే, పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నార్నే రోశయ్య, జనిగర్ల నాగరాజు, చిలకపాటి మధు, మాదాల మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## జెనెక్స్‌లో నూతన విద్యావిధానంపై అవగాహన సదస్సు

**నెల్లూరు, జులై13 ప్రభాతవార్త- విద్య:** నగరంలోని హరనాద పురంలో గల జెనెక్స్ విజన్ డిగ్రీ కళాశాలలో గురువారం 2023-24 విద్యా సంవత్సరానికి డిగ్రీలో చేరగోరు విద్యార్థులకు జాతీయ విద్యా విధానం(ఎన్ఈపి-2020) 4 సంవత్సరాల డిగ్రీ ప్రోగ్రామ్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విక్రమసింహపురి యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి.రామంచద్రారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎన్ఈపి-2020 డిగ్రీ హానర్స్ కోర్సెస్ అనేటివంటివి నేటి విద్యార్థుల విద్యావిధానానికి అనుగుణంగా రూపొందించటం జరిగిందన్నారు. ఈ నూతన విధానంతో విద్యార్థులు భవిష్యత్‌లో అనుకున్న సబ్జెక్ట్‌పై ఇప్పటినుండే పట్టు సాధించటం జరుగుతుందన్నారు. విక్రమ సింహపురి డీన్ డాక్టర్ సిహెచ్.విజయ మాట్లాడుతు ఈ విద్యాసంవత్సరం నుండి2023-24 నుండి విద్యార్థులు నూతన విద్యావిధానానికి అనుగుణంగా విద్యను అభ్యసించటం జరుగుతుందన్నారు. గతంలో ఉన్న డిగ్రీ విద్యావిధానం తో పోల్చుకుంటే ప్రస్తుత విద్యావిధానంతో విద్యార్థులు నూతన ఆలోచనలు, నైపుణ్యాభివృద్ధి, ఇంటర్‌షిప్ ప్రోగ్రామ్స్ వంటి వాటిలో మెరుగ్గా ఉండనున్నారన్నారు. నూతన విద్యావిధానానికి అందరూ వారి మద్దతు తెలపాలని కోరారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలకు వివిఎస్‌యూ రిజిస్ట్రార్ సమాధాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెనెక్స్ విజన్ కళాశాల డైరెక్టర్స్ ఎన్.వెంగళరెడ్డి, పి.కొండలరావు, ప్రిన్సిపాల్ జే.అనిల్‌కుమార్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

